1
నవతెలంగాణ
ఆదిలాబాద్
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

తలమడుగు : ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించారు. మందగూడ, గిరిగాం గ్రామాలకు చెందిన కిషన్, శాంతాబాయి ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు. వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. సుంకిడి గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు బొడగం దేవారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చర్లపల్లి గ్రామంలో షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట ఆ పార్టీ నాయకులు పిడుగు సంజీవరెడ్డి, వెంకటేష్, ప్రీతంరెడ్డి, జెడ్పీటీసీ సుధాకర్, కేదారేశ్వర్‌రెడ్డి, రమాకాంత్, గుర్నులే గంగారాం, శ్రీనివాసరెడ్డి, అభిరాంరెడ్డి, జనక్ పటేల్, లక్ష్మన్న, గోవర్ధన్ యాదవ్ ఉన్నారు.



కలెక్టర్ కుంటాల జలపాతం సందర్శన

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుంటాల జలపాతాన్ని కలెక్టర్ రాజర్షి షా, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్‌తో కలిసి సందర్శించారు. వ్యూ పాయింట్ వరకు వెళ్లి జలపాత అందాలను తిలకించారు. అనంతరం రోప్‌వే గురించి చర్చించి పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. గెస్ట్ హౌస్ వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. హరిత హోటల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట డీపీఆర్‌ఓ తిరుమల, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎఫ్ఆర్ఓ గణేష్, బీట్ ఆఫీసర్ భీమ్‌జీ ఉన్నారు.



తునికాకు బోనస్ చెల్లించాలి

- టీఏజీఎస్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ చీఫ్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తునికాకు బోనస్ చెల్లించాలని టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబురావు అన్నారు. ఈ విషయమై బుధవారం హైదరాబాద్ అరణ్య భవనంలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫీసర్ దొబ్రియాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు, ఇతర పేదలకు సంబంధించిన తునికాకు బోనస్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ తరపున 2016 నుండి పెండింగులో ఉన్న డబ్బులు విడుదల చేశారని, కొన్ని జిల్లాల్లో ఇప్పటికే కొంత చెల్లించారని తెలిపారు. కానీ కొన్ని జిల్లాల్లో ఇప్పటికీ చెల్లించలేదన్నారు. కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో 8వేల మంది లబ్ధిదారుల్లో 4వేల మందికే పంపిణీ చేశారన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 30శాతం మందికి మాత్రమే తునికాకు బోనస్ అందిందని, 70శాతం మందికి ఇంకా అందలేదన్నారు. నార్నూరు, ఉట్నూరు, ఇంద్రవెల్లి మండలాల లబ్ధిదారులకు ఇప్పటికీ పంపిణీ చేయలేదన్నారు. ఇంద్రవెల్లి మండలంలో ఫారెస్టు ఆఫీసులో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగి తన కుటుంబ సభ్యుల పేరుతో రూ.6లక్షలు కాజేసిన విషయం వెలుగులోకి వచ్చిందని, నిధులు వెంటనే చెల్లించకపోతే దుర్వినియోగం అయ్యే అవకాశముందని తెలిపారు. వెంటనే ఈ నిధులు విడుదల కోసం జిల్లా ఫారెస్టు అధికారులు, రేంజ్ అధికారుల స్థాయిలో జరుగుతున్న అశ్రద్ధను, నిర్లక్ష్యాన్ని సరిదిద్దటానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రతినిధి బృందంలో టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొడసం భీంరావ్ ఉన్నారు.

చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తే బాగుండు

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నవతెలంగాణ-తాంసి

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు తులం బంగారం ఇస్తే ఇంకా సంతోషంగా ఉండేదని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం తాంసి, భీంపూర్ మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. భీంపూర్ మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో 30 చెక్కులను, తాంసి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 10 చెక్కులను జడ్పీటీసీలు, తహసీల్దార్లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి అద్భుతమైన పథకమని, ఇప్పటికీ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో చెక్కుతో మాట తులం బంగారం ఇస్తామని చెప్పిన మాట ఇంత వరకు అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. అనంతరం గిరిగాం గ్రామానికి చెందిన మాజీ మండల కన్వీనర్ కుటుంబాన్ని పరామర్శించారు. నిపాని గ్రామానికి చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, నారాయణరావు, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీలు సుధాకర్, రాజు, మండలాల నాయకులు లస్మన్న, అనిల్, కృష్ణ,మహేందర్, గోవర్ధన్‌రెడ్డి, రఘు, రమణ, రజనీకాంత్, నరేందర్, నర్సింగ్ పాల్గొన్నారు.

పేదప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట



నవతెలంగాణ-సిరికొండ

పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెసేనని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా మండలంలోని కొండాపూర్ గ్రామ సమీపంలోని పురాతన శివాలయానికి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టి అమలుకు కృషి చేస్తోందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు, గృహజ్యోతి, సబ్సిడీ సిలిండర్ అందజేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం కోసం రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండల కేంద్రం నుండి వాయిపేట్ వెళ్లే రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావ్, తహసీల్దార్ విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇమామ్, నాయకులు పాండు, రఘురాం, అనిల్ కుమార్, మాధవ్ పటేల్, లక్ష్మణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గతితప్పుతున్న బస్సులు..!

- మితిమీరుతున్న ప్రయివేటు ట్రావెల్స్ ఆగడాలు
- పరిమితికి మించి ప్రయాణికులతో పయనం
- గూడ్స్‌కు అనుమతి లేకపోయినా తీసుకెళ్తున్న వైనం
- నిబంధనలు విస్మరిస్తున్నా పట్టించుకోని అధికారులు
- నెల వ్యవధిలో ఇద్దరు మృతి..పలువురికి గాయాలు

జిల్లాలో ప్రయివేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అతివేగం..నిర్లక్ష్యంతో పాటు నిబంధనలు విస్మరించడం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. త్వరగా వెళ్తామని..టికెట్ ధర తక్కువగా ఉంటుందనే కారణంగా ప్రయివేటు బస్సుల్లో వెళ్తున్న ప్రయాణికులు గమ్యం చేరే వరకు గ్యారెంటీలేని పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాకు చెందిన ప్రయివేటు ట్రావెల్స్ వరుస ప్రమాదాలకు గురికావడం.. ప్రయాణికులు మరణించడం వంటి ఘటనలు సర్వత్రా ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎప్పటికప్పుడు బస్సుల అనుమతులు, ఫిట్‌నెస్, నిబంధనలను తదితర వాటిని పరిశీలించాల్సిన రవాణాశాఖ అధికారులు వాటి వైపు దృష్టిసారించకపోవడం మూలంగా ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



ఇటీవల ప్రమాదానికి గురైన బస్సు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురికావడం ఆందోళనకు దారితీస్తోంది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే రెండు బస్సులు ప్రమాదాలకు గురికావడం.. ఇద్దరు ప్రయాణికులు ఘటన స్థలంలోనే మృతిచెందడం వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. పలువురు గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. వరుస ఘటనలు జరుగుతుండటంతో ప్రయివేటు ట్రావెల్స్ బస్సుల పనితీరుపై సర్వత్రా అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆదిలాబాద్ నుంచి ప్రతి రోజూ సుమారు 15 వరకు ప్రయివేటు ట్రావెల్ బస్సులు వందలాది ప్రయాణికులతో హైదరాబాద్‌కు వెళుతుంటాయి. ఇది వరకు కేవలం రాత్రివేళలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ ప్రయివేటు ట్రావెల్స్ కొన్ని రోజుల నుంచి ఉదయం పూట హైదరాబాద్‌కు ట్రిప్పులు నడిపిస్తున్నాయి. కొన్ని ట్రావెల్స్ యాజమాన్యాలు టూర్ల కోసం తిప్పుతామని అనుమతి తీసుకొని రోజువారీగా హైదరాబాదు వంటి దూర ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకెళ్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క సీట్ల సామర్థ్యం మేరకు కాకుండా క్యాబిన్‌లోనూ ప్రయాణికులను కూర్చొబెట్టుకోవడం వంటివి చేస్తుంటారని ఆరోపణలున్నాయి. మరోపక్క రెగ్యులర్ డ్రైవర్లను కాకుండా తాత్కాలిక డ్రైవర్లతో బస్సులను ఆయా ప్రాంతాలకు నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క త్వరగా వెళ్లాలనే ఆతృతలో అతివేగం.. డ్రైవర్ నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు కారణమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి.

అనుమతి లేకపోయినా..!

ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు రోజువారీగా వివిధ ప్రాంతాలకు ప్రయాణికులను తీసుకెళ్తుంటామని రవాణశాఖ నుంచి అనుమతులు తీసుకుంటాయి. సీట్ల సామర్థ్యం మేరకు వివిధ రకాల అనుమతి తీసుకొని నడిపిస్తుంటాయి. కానీ కొన్ని ప్రయివేటు ట్రావెల్స్ నిబంధనలు విస్మరిస్తూ ప్రయాణికుల భద్రతకు ముప్పు తీసుకొస్తున్నాయి. కేవలం ప్రయాణికులను తీసుకెళ్తామని అనుమతి తీసుకొని గూడ్స్(వివిధ రకాల సరుకులు. వస్తువులు)ను తరలిస్తుంటాయి. బస్సు పై భాగంలో పెద్ద ఎత్తున పార్శిల్‌లను నింపుతూ అటుఇటూ చేరవేస్తుంటాయి. వాస్తవానికి ప్రయాణికుల లగేజీ తప్పితే..గూడ్స్ వస్తువులు, సరుకులు తీసుకెళ్లడానికి అనుమతి లేకపోయినా యథేచ్ఛగా తరలిస్తున్నాయి. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు క్వింటాళ్ల కొద్దీ వస్తువులను రవాణా చేస్తున్నాయి. ఇలాంటి దృశ్యాలు రోజూ కండ్ల ముందు కనిపిస్తున్నా సంబంధితశాఖ అధికారులు దృష్టిసారించిన దాఖలాలు కనిపించడం లేదు. కొన్ని ప్రయివేటు ట్రావెల్స్ యథేచ్ఛగా అనుమతులు ఉల్లంఘిస్తున్నా మామూలుగా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. కేవలం ప్రమాద ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తూ తనిఖీలు చేపడుతున్నారని.. అనుమతులు లేని కారణంగా బస్సులను సీజ్ చేశామని చెబుతున్నారని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

అనుమతి లేని వాటిని సీజ్ చేశాం : శ్రీనివాస్, ఎంవీఐ, ఆదిలాబాద్

నిబంధనలు ఉల్లంఘించిన ఏడు ప్రయివేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశాం. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఆయా ప్రయివేటు బస్సుల యాజమాన్యాలు వివిధ రకాల అనుమతులు తీసుకున్నారా లేదా అనే దానిపై పరిశీలన చేస్తున్నాం. నిబంధనలు విస్మరించిన వాటిపై చర్యలు తీసుకుంటాం.

నెల రోజుల క్రితం ఆదిలాబాద్ నుంచి బయలుదేరిన ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సు నిర్మల్ సమీపంలో బోల్తాపడింది. ఈ ఘటనలో ఓ మహిళ మృతిచెందగా..పలువురు గాయపడ్డారు. టూర్ల కోసం అనుమతి తీసుకున్న బస్సును హడావుడిగా హైదరాబాద్‌కు పంపించడం.. అందులోనూ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం, అతివేగం వంటి కారణాలతోనే బస్సు బోల్తా పడినట్లు అధికారులు గుర్తించారు.

తాజాగా ఆదిలాబాద్ నుంచి హైదరాబాదుకు బయలుదేరిన ఓ ప్రయివేటు ట్రావెల్ బస్సు మార్గమధ్యలో కామారెడ్డి వద్ద ప్రమాదానికి గురైంది. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం.. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆగి ఉన్న ఓ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు మరణించగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇలా వరుస ఘటనలు చోటుచేసుకుంటుండటంతో ప్రయివేటు ట్రావెల్స్ సామర్థ్యంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

కార్మికుల మూడు నెలల జీతాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్
- కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికుల ఆందోళన
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ కరోనా సందర్భంగా గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికుల ఈఎస్ఐ డబ్బులు కోటీ36లక్షలు ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు రూ.50వేల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటడంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు సమ్మె శిబిరాలకు వచ్చి హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, లింగాల చిన్నన్న, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్శనాల నగేష్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, సోనేరావ్, వెంకట్రావ్, రమక్క, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఎం.జనార్దన్, బొజ్జ ఊశన్న, మల్లక్క, శ్యామ్, ఆత్మరాం, భాస్కర్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు శంకర్, కిరణ్, ఇంద్రజ్ అశోక్, శివ, గంగన్న, ప్రకాష్, విలాస్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ఎంపీ ఇంటి ముట్టడిలో ఉద్రిక్తత

- పోలీసులు, నాయకుల మధ్య తోపులాట
- నీట్ రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్టీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన నీట్-2024లో అవకతవకలు జరిగాయని, దీనిపై పార్లమెంట్‌లో ఎంపీలు మాట్లాడకపోవడం సిగ్గు చేటని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఎంపీల తీరును నిరసిస్తూ బుధవారం పట్టణంలో ఉన్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ నివాసాన్ని విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించారు. పోలీసులు నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. దీంతో పోలీసులకు నాయకులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఎంపీ ఇంటి ముందు బైటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు నాయకులను బలవంతంగా అక్కడి నుంచి అరెస్టు చేసి తీసుకెళ్లే క్రమంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అరెస్టు చేసి విద్యార్థి సంఘాల నాయకులను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నీట్‌ను సవ్యంగా నిర్వహించలేదన్నారు. దేశవ్యాప్తంగా దీనిపై నిరసనలు కొనసాగుతున్నా పార్లమెంట్‌లో ఏ ఒక్క ఎంపీ మాట్లాడడం లేదన్నారు. నీట్ ప్రారంభమైన నుంచి వంద శాతం మార్కులు వచ్చిన చరిత్ర ఎవరికి లేదన్నారు. తప్పిదాలను కప్పిపుచ్చేందుకు జూన్ 14న రావాల్సిన ఫలితాలను, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల రోజు విడుదల చేసి విద్యార్థులను పక్కదారి పట్టించారన్నారు. నీట్‌ను రద్దు చేసి మళ్లీ నిర్వహించడంతో పాటు ఎన్టీఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే వైద్య వృత్తి విద్యార్థులు ఇంతటి అన్యాయానికి గురైతే మున్ముందు దేశంలోని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమే అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్.దిగంబర్, మాస్‌లైన్ పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు వి.మహేందర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్‌రావు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎర్రాజి హరీష్, సహాయ కార్యదర్శి దత్తు, పీవైఎల్ జిల్లా నాయకులు మెస్రం మారుతి, ఎన్ఎస్‌యూఐ నాయకులు కపిల్, అవినాష్ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మించాలని ధర్నా

నవతెలంగాణ-నార్నూర్

తాడిహత్నూర్ గంగాపూర్ నుండి గాదిగూడ ఎల్లాపూర్ వరకు డబుల్ రోడ్డును నిర్మించాలని బుధవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు రాస్తారోకో చేసి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు తొడసం బండు, ఉపాధ్యక్షులు రాథోడ్ బిక్కు మాట్లాడుతూ గుంతలమయంగా మారిన నార్నూర్ గాదిగూడ రెండు లైన్ల రహదారిపై చాలా గ్రామాల ప్రజలు నిత్యం ఏదో పని నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని, రోడ్డు గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు జంకుతున్నారని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి అధికారులు, కలెక్టర్ స్పందించి డబుల్ రోడ్డును వెంటనే నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. వారం రోజుల క్రితం మహాగావ్ సెక్కుగూడ వద్ద రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిందని గుర్తు చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వచ్చి నచ్చజెప్పడంతో ధర్నా విరమించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో బీజేపీ నాయకులు దేవిదాస్, ప్రకాష్ గవాస్కర్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు : సౌజన్య

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గంజాయి రవాణ చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు, శిక్షలు ఉన్నాయని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని రిమ్స్‌లో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. రిమ్స్ అవతల గంజాయి తీసుకునే వారు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారిపై ఎడీపీఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి కోర్టులో శిక్షతో పాటు భారీ జరిమానా ఉంటుందన్నారు. దీనిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఓం ప్రకాష్, న్యాయవాది ఉమేష్ డోలే, రిమ్స్ మెడికోలు, సిబ్బంది పాల్గొన్నారు.



గుర్రాల తండాలో నాణేల ప్రదర్శన

నవతెలంగాణ-బోథ్



మండలంలోని గుర్రాల తండా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం 40 దేశాల కరెన్సీ, నాణేలు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ బాసెట్టి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సందర్భాలలో విడుదల చేసిన మహనీయుల జయంతి, వర్ధంతిల నాణేలు, నిజాం, బ్రిటిష్, మొగల్ పాలకుడు అక్బర్ నాటి రాగి నాణాలు పిల్లలకు ప్రదర్శించి వివరించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పసుల గంగాధర్, ఉపాధ్యాయురాలు జి సవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

నవతెలంగాణ-తాంసి



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై శివరాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు గ్రామ యువకులతో కలిసి గ్రామంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో పంట పొలాల్లో గంజాయి మొక్కలను పెంచడం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్, శ్రీనివాస్, నాయకులు రామన్న యాదవ్, వెంకటొరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులతో పాటు పక్కభవనాలను ప్రభుత్వం నిర్మిస్తుందని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అన్నారు. బుధవారం వార్డు నంబర్ 12 పరిధిలోని ఆదిత్యనగర్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు రూ.20 లక్షల 25 వేలతో ప్రైమరీ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలకు పక్క భవనం కోసం స్థానిక కౌన్సిలర్ పవన్ నాయక్ కృషి చేయడంతో కలెక్టర్ నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ మాట్లాడుతూ ఆదిత్యనగర్‌లో ఇప్పటి వరకు అద్దె భవనంలోనే ప్రైమరీ పాఠశాల కొనసాగిందన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల నుంచి రూ.20 లక్షల 25 వేలను మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని, పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారుడికి సూచించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీలత, కాలనీవాసులు, నాయకులు ఎస్‌కే కలీం, వంశీ, జహీర్, విలాస్, శీలబాయి పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్
- దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలనీ, దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, పాలకులు మారినా కార్మికులు సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి సీతక్కని ఐదు సార్లు కలిసి విన్నవించినా హామీ ఇస్తున్నారే తప్ప ఆచరణలో ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఏమి తిని బతకాలని ప్రశ్నించారు. కార్మికుల జీవితాలకు భద్రత లేదని, మల్టీపర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు. చేతులు, కాళ్ళు తెగిపోతున్నా, శరీరం అస్తవ్యస్తమైన పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు అమలు కోసం, ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస్ హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, పోశెట్టి, జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, వీలాస్, కార్మికులు పాల్గొన్నారు.

సదర్‌మాట్‌లో పెరిగిన నీటి మట్టం



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ఖానాపూర్, కడెం మండలాల రైతులకు సాగునీటి ఆధారమైన సదర్‌మాట్ అనకట్టలో నీటి మట్టం పెరిగింది. ప్రస్తుతం అనకట్టలో 8 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు సదర్‌మాట్ ఎగువన ఉన్న వాగులు, ఒర్రెల నుంచి వచ్చే జలదారలతో గోదావరి నదిలో కొంత నీటి ప్రవాహం పెరిగింది. దీంతో మొన్నటి వరకు అడుగంటి కనిపించిన సదర్‌మాట్‌లో ఇప్పుడు కట్టపై నుంచి నీరు ప్రవహిస్తుంది. ఒకటి, రెండు వర్షాలు పడితే నీరు విడుదల చేసే స్థాయిలో వరద పెరిగే అవకాశం ఉంది. గడిచిన ఖరీఫ్‌లో కెనాల్ గండ్ల మరమ్మతు పనులు అధికారులు సకాలంలో పూర్తిచేయని కారణంగా నీటి విడుదలలో జాప్యం జరిగి రైతులు ఇబ్బంది పడ్డారు. ఈసారి కెనాల్ మరమ్మతుల సమస్య లేనందున ఆయకట్టుకు సమయానికి నీరు విడదల చేస్తారన్న ఆశతో రైతులున్నారు.

రసాయన ఎరువులు ప్రమాదం



నవతెలంగాణ-పెంబి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక దిగుబడులు సాధించాలనే తాపత్రయంలో అధిక రసాయన ఎరువులు వాడుతున్నారని, భవిష్యత్తులో నేలలు చౌడు బారిపోయే అవకాశాలు అధికంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తెలిపారు. బుధవారం తాటిగూడలో రైతులతో సమావేశమై వివిధ వానాకాలం పంటలలో ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో జీవ ఎరువులు, జీవ పురుగు మందుల వినియోగాన్ని విధిగా పెంచాలన్నారు. నేలలో కరగని రూపంలో ఉన్న భాస్వరం ఎరువులను కరిగించి మొక్కకు పనికొచ్చే విధంగా చేయగల పాస్ఫరస్ సాల్యూబులైజింగ్ బాక్టీరియాను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా వాడాలని సూచించారు. ఎకరానికి ఒక లీటరు మందును 25 నుండి 30 కిలోల ఇసుకలో కలిపి నేలపై చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్, ట్రైబల్ ఎఫ్‌పీఓ చైర్మన్ టికజీ, రైతులు పాల్గొన్నారు.

వర్షం జాడ లేక రైతుల తిప్పలు...వాడిపోతున్న పత్తి మొలకలు



- మొలకలకు నీళ్లు పోస్తున్న రైతన్న

నవతెలంగాణ-భైంసా

మృగశిర ప్రారంభమైనప్పటి నుండి భైంసా మండలంలో లోటు వర్షపాతం నమోదు అవ్వడంతో రైతులు కష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలో కరువు చాయలు స్పష్టంగా కనబడుతున్నాయి. అడపాదడప కురిసిన వర్షంతో రైతులు పత్తి విత్తనాలు విత్తగా ఎనిమిది రోజుల నుండి వర్షపు జాడ లేకపోవడంతో బిందెలతో పత్తి మొలకలకు నీళ్లు పోసి కాపాడుకోవాల్సిన పరిస్థితి. ఎకరానికి రూ.10, 15 వేల పెట్టుబడి పెట్టడంతో మొలకలు వచ్చిన సంతోషంలో రైతు ఉన్నప్పటికీ వరుడు జాడ లేకపోవడంతో వారికి కునుకు పట్టడం లేదు. మండలంలో ప్రధానంగా పండించే పంట పత్తి విత్తనం మొలకెత్తినప్పటికీ వర్షాలు లేకపోవడం వల్ల ప్రస్తుతం మొలకలు ఎండిపోతున్నాయి. ఒకచోట వర్షం కురిస్తే మరోచోట కురవకపోవడంతో పాటు దినమంత వేసవిని తలపించే మండుటెండ ఉండడంతో మొక్కలను కాపాడుకోవడానికి ప్రతిరోజు నీరు పోయాల్సిన దుస్థితి.

చెరువులో అక్రమ పట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-కడెం

మండలంలోని ధర్మాజీపేట్ గ్రామ ఊర చెరువులో అక్రమ పట్టాలను రద్దు చేయాలని ఆ గ్రామ రైతులు డిమాండ్ చేశారు. గ్రామస్తులు చెరువు వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత వ్యక్తులు తమకు పట్టాలున్నాయని చెరువులో మోరం మట్టి పోస్తుండగా గ్రామ రైతులు అడ్డుకొని తమ గ్రామ చెరువు 130.5 ఎకరాల హద్దులు ట్రెంచ్ పూర్తైన తర్వాత పట్టా భూమి ఉంటే మట్టి పోసుకోవాలని సూచించారు. చెరువులో మట్టి పోస్తే ఊరుకునేదే లేదని గ్రామస్తులు హెచ్చరించారు. దీంతో సంబంధిత పట్ట వ్యక్తులు అక్కడినుండి వెళ్లిపోయారు. ధర్మాజీపేట్ ఊర చెరువు ఇష్టానుసారంగా కబ్జాలు చేస్తున్నారని, గ్రామ ఊర చెరువు 130 ఎకరాల కొలతల తీసి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీ నియంత్రించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రయివేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడిని నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పిలుపు నిచ్చిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. పలు ప్రయివేట్ పాఠశాలలు ముందుగానే విద్యార్థులకు సెలవును ప్రకటించాయి. కాగా బుధవారం పట్టణంలో తెరిచి ఉన్న పలు పాఠశాలకు ఏబీవీపీ నాయకులు వెళ్లి విద్యార్థులను బయటకు పంపించారు. ఇందులో భాగంగానే సంజయ్ నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులను బయటకు పంపించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ ప్రయివేట్ విద్యసంస్థలు ఫీజులు, పాఠ్య పుస్తకాల పేరిట తల్లిదండ్రుల నుంచి అధిక డబ్బులను తీసుకుంటున్నారన్నారు. యూనిఫామ్స్, బుక్స్ విక్రయాలతో వ్యాపారాలు చేస్తున్న ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహేష్, నిఖిల్, శివసాయి, విఘ్నేష్, కార్తీక్, సర్వజీత్, మహేష్ పాల్గొన్నారు.



భైంసా మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తా

- ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

భైంసా మండలం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. బుధవారం ఎంపీపీ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారీ వర్షాలతో సిరాల ప్రాజెక్టు దెబ్బతిందని గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రస్తుత ఇరిగేషన్ మంత్రికి విన్నవించడంతో రూ.9 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆరు నెలల్లో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ప్రజలకు వ్యాధుల ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల వ్యవస్థ బాగుండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినపుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో సభ్యులు పలు అంశాలను ప్రస్తావించగా ప్రమాదకారంగా ఉన్న విద్యుత్ తీగలను తక్షణమే సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కనెక్షన్లను ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగిస్తున్న తరుణంలో ఐదు సంవత్సరాల పాటు సేవలు అందించిన వారిని అభినందించడంతో పాటు మరోసారి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై సేవలందించాలని ఆకాంక్షించారు. సమావేశంలో జడ్పీటీసీ దీప సొలంకి భీంరావ్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారి సుభాష్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సారెడ్డి ఆయా శాఖల అధికారులున్నారు.

సమస్యల పరిష్కారానికి జీఓ విడుదల



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్ రావ్ ధన్యవాదలు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖలో ఏండ్లుగా బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం విన్నవించిందన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలైన బదిలీలు, ప్రమోషన్‌లకు జీఓ నెం. 16 జారీ చేయడం శుభ సూచకమన్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించనున్నట్లు ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి రామకృష్ణ రావ్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.జ్ఞానేశ్వర్, కే.వెంకటేష్, ఆర్.విలాస్, హెచ్‌ఎం ఆడే రాజేశ్వర్ పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఎస్పీ గౌష్ ఆలం
- పట్టణంలో అవగాహనా ర్యాలీ
- విద్యార్థులతో డ్రగ్స్ పై పోరాటం చేస్తానని ప్రతిజ్ఞ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవ సందర్భంగా పట్టణంలోని కలెక్టర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ర్యాలీలో ఎస్పీ పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఏఎస్పీ కే సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యమవుతానని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు తనవంతు కృషి చేస్తానని, జీవితంలో డ్రగ్స్‌కి దూరంగా ఉంటూ ఉన్నతమైన భవితను సాధిస్తానని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్పీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌక్ మీదుగా వినాయక చౌక్ వరకు డ్రగ్స్ రహిత సమాజాన్ని సృష్టిస్తామంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతకు, విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల చదువు, భవిత, భవిష్యత్తు నాశనమైతాయని తెలియజేశారు. యువతకు పాఠశాలలలో, కళాశాలలలో మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించేందుకు కళాశాల ప్రిన్సిపల్, పోలీసు సిబ్బంది ద్వారా ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలలో, మండల కేంద్రాలలో ప్రజలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గంజాయి డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ, గంజాయి లాంటి వాటిని సాగు చేయడం రవాణా చేయడం చేస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే సత్ఫలితాలను కోల్పోతారని కేసులలో భాగస్వామ్యం అవుతారన్నారు. చిన్నతనం నుండే మత్తు పదార్థాల వినియోగం వల్ల భవితను నాశనం చేసుకోవడం నేరాలకు పాల్పడడం లాంటి వాటికి అలవాటు పడతారని, అవి జరగకుండా మొదట విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. 'యాంటీ డ్రగ్ సోల్జర్' అనే ఫోటో పాయింట్ వద్ద ఛాయాచిత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ఎన్ జీవన్ రెడ్డి, కే సురేందర్ రెడ్డి, సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ సిబ్బంది, డిడబ్ల్యూ సబిత, డిసిపి ఓ రాజేంద్ర ప్రసాద్, మిషన్ కోఆర్డినేటర్ యశోద, సఖి నిర్వాహకురాలు సరస్వతి, నలంద, విద్యార్థి కళాశాల, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, ఎన్‌సీసీ విద్యార్థులు, కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

మత్తు పదర్దాల వల్ల అనేక నష్టాలున్నాయని జిల్లా అదనపు ఎస్పీ సురేందర్ రావ్ అన్నారు. బుధవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి మిషన్ పరివర్తన అవగాహన ర్యాలీని చేపట్టారు. దీనికి అదనపు ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ కుమురం భీం చౌక్ మీదుగా ఎన్టీఆర్ చౌక్ గుండా సాగి తిరిగి స్టేడియానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏఎస్పీ సురేందర్ రావ్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత తమ జీవితాన్ని నాశనంచేసుకుంటు నేరాల వైపుకు వెళ్తున్నారన్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిఎస్పీలు జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, సీఐలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ సైన్స్, అలాగే ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో పట్టణంలో సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన ఉపన్యాసం పోటీలను నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విద్యార్థులకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత, యూత్ వెల్ఫేర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మసూద్ అహ్మద్, కళాశాల ఆంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్, ఎన్ఎస్ఎస్ ,ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



మండలంలోని రాస్పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఇందారపు ప్రకాష్, దివ్యశ్రీ, మహిపాల్, గాయతి, అఫ్తాబ్ అహ్మద్, సంతోషలను బుధవారం పాఠశాలలో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు చిలుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకులుగా, స్నేహితులుగా ఉంటూ విద్యాబోధన చేస్తే విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉంటారన్నారు. ఉత్తమమైన విద్యాబోధనతో విద్యార్థుల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారన్నారు. ఇందులో ఏఎంసీ ఉపాధ్యక్షుడు వార్ల తిరుపతి, ఉపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు, రవికుమార్, సీఆర్పీ వార్ల ఉమేష్ పటేల్, సత్యనారాయణ, వనిత, నాగరాణి, స్వామి, ఖుర్షిద్ పాల్గొన్నారు.

డీజిల్ బంకును ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-రెబ్బెన



మండలంలోని ఖైరిగూడ ఓసీ వద్ద డీజిల్ బంక్‌ను బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవి ప్రసాద్ ప్రారంభించారు. ఉపరితల గని దక్షిణ ప్రాంతం వైపు విస్తరిస్తున్నందున బంకును డీ2 డంపు పక్కకు తరలించి నూతనంగా నిర్మించిన రెండు పంపులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం ఎం.నరేందర్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ప్రాజెక్ట్ అధికారి ఎన్ సత్యనారాయణ, డీజీఎంస్టోర్స్ శ్రీనివాసరావు, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, ఎస్ఈ (సివిల్) బాషా, ఇంచార్జి ప్రాజెక్ట్ ఇంజినీర్ నరేష్, మేనేజర్ ప్రవీణ్ వి ఫాటింగ్, డీవైపీఎం వేణు, ఈఈ (సివిల్) మనోజ్, పిట్ స్టోర్ ఇంజినీర్ బాలయ్య, ఎన్విరాన్మెంట్ అధికారి సూర్య నారాయణ, సర్వే అధికారులు దావూద్, రవి, డిప్యూటి మేనేజర్ సునీల్, జీఆర్ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస నాయుడు పాల్గొన్నారు.

అద్దె బస్సు డ్రైవర్లను ఆర్టీసీ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

అద్దె బస్సు డ్రైవర్లను ఆర్టీసీ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసు అందించి నెల రోజులు అవుతున్నప్పటికీ చర్చలకు పిలవకపోవడాన్ని ఖండిస్తూ డిపో ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. ఇదే సందర్భంలో అద్దె బస్సు డ్రైవర్లను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాల నుండి అద్దె బస్సులకు డ్రైవర్లుగా పని చేస్తూ తమ సర్వీస్ కాలాన్ని పూర్తిగా ఆర్టీసీకి అంకితం చేశారన్నారు. అయిన సమస్యలు పరిష్కారం కాకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో అద్దె బస్ డ్రైవర్స్ యూనియన్ ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి షఫీ, కోశాధికారి సాయి కృష్ణ, కార్మికులు అంజి, నానజీ, సంతోష్, విజయ్, కృష్ణ, మొండి, వినోద్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రయివేట్ కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-రెబ్బెన

ప్రయివేట కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు కోరారు. బుధవారం సమస్యలపై హైదరాబాద్‌లో సీఎండీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ప్రయివేట్ కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలను జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని, సీఎం పీఎఫ్ పెండింగ్ డబ్బులను డ్రైవర్ల ఖాతాలలోనే జమ చేయాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కే రాజకుమార్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు బుర్ర తిరుపతి గౌడ్, ఎండి అక్బర్ ఆలీ పాల్గొన్నారు.

రేపు పశువుల సంతకు వేలం

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని పశువుల సంతకు శుక్రవారం వేలం నిర్వహించనున్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి సుబ్బ సాయి క్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదన్నారు. అదే రోజు ఒక గంట ముందు రూ.150000 డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ విద్యాసంస్థలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ పిలుపు జిల్లాలో విజయవంతం అయింది. ఉదయమే ఏబీవీపీ నాయకులు పాఠశాలల వద్దకు చేరుకునే విద్యార్థులను తిరిగి పంపించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పట్టణ కార్యదర్శి కొడప కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను తగ్గిస్తూ తగిన సౌకర్యాలు కల్పించకుండా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించకుండా అరకొర వసతులతో నెట్టుకొస్తున్న పరిస్థితి ఉందన్నారు. కార్పొరేటు పాఠశాల యాజమాన్యాలతో ప్రభుత్వం కుమ్మక్కై, పేద విద్యార్థులను అన్యాయానికి గురి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గడ్డల ప్రణయ్, గాడి శ్రావణ్, పెద్దపెల్లి రోహిత్, సుద్దాల శ్రావణ్ పాల్గొన్నారు.

ఉచిత మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కౌటాల

మండల పరిధిలోని వికలాంగులకు సోమవారం ఉదయం 10:30 గంటలకు వికలాంగులకు ఎంపీడీఓ కార్యాలయంలో బస్‌పాస్ ఉచిత మేళా నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ నస్రుల్లాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు వారి పరిధిలో గల వికలాంగులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు పాస్ ఫోటో (2), పాత బస్‌పాస్ కాపీలను వెంట తీసుకొని రావాలని తెలుపారు.

ఘనంగా ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఛత్రపతి సాహు మహారాజ్ 150వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఛత్రపతి భవనంలో అరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బోటుపెల్లి జైరాం మాట్లాడుతూ ఛత్రపతి సాహూ మహరాజ్ తన సంస్థానంలో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా అన్ని రకాలుగా అట్టడుగు వర్గాలకు చెందిన ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రయత్నించాడన్నారు. దీంతో దేశం అంతటా 'రిజర్వేషన్ల పితామహుడిగా' ప్రశంసించబడ్డాడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కితాబునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బిక్కాజీ, డివిజన్ గౌరవ అధ్యక్షుడు చౌదరి గోపాల్, అధ్యక్షుడు బొర్కుట్ తిరుపతి, ప్రధాన కార్యదర్శి నాగపురి మారుతి, కోశాధికారి ఎలుములే దిలీప్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష్ కుమార్, మాజీ ఎంపీటీసీ జబరి రవి, గుండి అధ్యక్షుడు జబరి రాజు, కార్యదర్శి నాగపూర్ మనోహర్, నాయకులు భీమనకార్ పోషన్న పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్
- కలక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ, మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కనీస వేతనం రూ.26 వేలతో పాటు ఉద్యోగ భద్రత, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. సిబ్బందికి ఐదు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఈఎస్ఐ బకాయిలు రూ.రెండు కోట్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో 34 రోజులు చేసిన సమ్మెలో భాగంగా ప్రభుత్వం కార్మికులు మరణిస్తే రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు దహన సంస్కారాలకు రూ.10000 చెల్లిస్తామని చెప్పి సర్క్యులర్ కూడా విడుదల చేసిందని, దానిని అమలు చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం అమలు దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణమాచారి, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మోరేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఆసిఫాబాద్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు మాట్ల రాజు, కాగజ్ నగర్ మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శంకర్, సంజీవ్, కార్మికులు మల్లేష్, రమేష్, శంకరమ్మ, శోభ, రమ పాల్గొన్నారు.

గుట్కా అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్పీ డివి.శ్రీనివాసరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో గుట్కాను పూర్తిస్థాయిలో లేకుండా చేయడం లక్ష్యమని నిబంధనలు అతిక్రమించి అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిల్వ ఉంచిన రూ. ఎనిమిది లక్షల విలువగల నిషేధిత గుట్కాను మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్టు చేశారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నిషేధిత గుట్కా లేకుండా పూర్తిస్థాయిలో నివారించడమే తమ లక్ష్యమన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో పట్టుకున్న నిందితుడు చంద్రపూర్‌కు చెందిన అమిత్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, గుట్కా అమ్మకాలు, అక్రమంగా పశువుల అక్రమ తరలింపు, నిషేధిత ఆటలైన మట్కా లాంటివి కొనసాగిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దీనికోసం నెంబర్ 100కు లేదా 24 గంటల పాటు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన 8712670505 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గుట్కా పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సీఐ రాణప్రతాప్, ఎస్సై గంగన్న, పీసీ సంజీవ్‌లను అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, పట్టణ సీఐ సతీష్, ఎస్సైలు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం అందుబాటులోకి తేవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న ఆర్ఎస్‌పీ

నవతెలంగాణ-కౌటాల

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేల ఎత్తిపోతల పథకం అందుబాటులోకి తేవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పలు ఎత్తిపోతలను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాండ్గాం గ్రామపంచాయతీలో 2009 సంవత్సరంలో ఇక్కడ ప్రాణహిత నది ఒడ్డు మీద దాదాపుగా 8 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందన్నారు. ఈ 8 లెఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఈరోజు పని చేయడం లేదన్నారు. ప్రాణహితలో పుష్కలంగా నీళ్లున్నాయని కానీ పక్కన పత్తి ఎండి పోతుందని తెలిపారు. రైతులు విత్తనాలు వేసి వాన కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ ఒక్క లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 5000 ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో మోటార్లు చెడిపోయి, వాటిని రిపేర్ చేయక, కొత్త మెషిన్లు పెట్టక దాదాపుగా ఏడు ఎనిమిది ఏండ్లు అయ్యాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ మరమత్తుకు కావాల్సిన సగం ఖర్చును రైతులు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం నుండి పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఉత్తం కుమార్ రేవంత్ రెడ్డి మీరు ఫామ్ హౌస్‌లో ఒకరోజు చేసుకునే విందు ఖర్చుతో ఈ లెఫ్ట్ ఇరిగేషన్లన్నీ రిపేర్ చేయవచ్చని అన్నారు. ఒకవేళ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ రిపేర్ చేయకపోతే పార్టీలకు అతీతంగా రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చేడువాయి రైతు వేదికలో రెండు రోజుల నుండి అంగన్‌వాడీ టీచర్లకు జాతీయ నూతన విద్యా విధానంపై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం ముగింపులో సీడీపీఓ విజయలక్ష్మీ, సూపర్‌వైజర్ హసీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది నెలవారి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలి, పిల్లలకు పోషకాహారం ఏ విధంగా అందించాలి, ప్రీ ప్రైమరీ విద్యను ఎలా అందించాలి, ప్రతి నెలలో చేయాల్సిన పనులను వివరించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ కృష్ణమూర్తి, మాస్టర్ ట్రైనర్లు కరుణ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



డ్రగ్ రహిత సమాజాన్ని తయారు చేయాలి

- జిల్లా జడ్జి ఎంపీ రమేష్
- విభాగాల సమన్వయంతో మాదకద్రవ్యాల నివారణ
- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాదకద్రవ్య రహిత సమాజం తయారు చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంపీ రమేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన మిషన్ పరివర్తనలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ డివి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ యువత 3ఎల్ (లవ్, లస్ట్, లిక్కర్) పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు మాదకద్రవ్యాలు యువతపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయని అన్నారు. చదువు కంటే సంస్కారం గొప్పదని, యువత సంస్కారం నేర్చుకోవాలన్నారు. కోర్టుకు వచ్చే అనేక కేసులు మాదకద్రవ్యాలతో ముడిపడి నేరాలు చేస్తున్నవే అని గుర్తుచేశారు. మాదకద్రవ్యాలకు అలవాటైన వారిని నివారించేందుకు ప్రత్యేకంగా జిల్లాలో చికిత్స కేంద్రం ఉందని వారిని రక్షించడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మొదట ఉచితంగా దొరికి తర్వాత అలవాటుగా మారుతుందన్నారు. జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు ఒకసారి వాడితే బానిస అవుతారన్నారు. యువత అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాత్కాలిక ఆనందాన్ని విడనాడాలన్నారు. ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో 90శాతం నేరాలు సెల్ ఫోన్లు నార్కోటిక్స్ వాడడం వల్లనే జరుగుతున్నాయన్నారు. వాటిని నివారించగలిగితే నేర నియంత్రణ సాధ్యమవుతుందని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని దహెగాం మండలంకు చెందిన చిన్నారిపై జరిగిన అత్యాచార సంఘటనలో కూడా గంజాయి ప్రధాన పాత్ర వహించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అవగాహన లేకపోవడంతో గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు దొరుకుతున్నాయని, దీంతో కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ నుండి కుమురం భీమ్ చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు నిర్వహించిన

ఆసిఫాబాద్



అవగాహన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా విద్యాధికారి అశోక్, డీఎస్పీ సదయ్య, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దహెగాం : మాదవ ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎస్ఐ కందూరి రాజు అన్నారు. మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారంటే ఆ విద్యార్థి సమాజం తిరోగమనంలో పయనిస్తోందని అన్నారు. దూరంగా ఉంటే మంచిదని తెలిపారు. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు పాకిందన్నారు. మత్తు పదార్థాలు వివిధ రూపంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు చేరుతున్నాయన్నారు. డ్రగ్స్, గంజాయి విక్రయించిన, వినియోగించిన నేరమేనని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : అంతర్జాతీయ మారక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మారకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు ఎస్ఐ నరేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు ఏఎస్ఐ యాదవ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సిర్పూర్(టి) : మండల కేంద్రంలో మిషన్ పరివర్తన అనే పేరుతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అజయ్ ఉల్లం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంతో డ్రగ్-రహిత సమాజమే

చింతలమానేపల్లి



లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : అంతర్జాతీయ మారక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఎల్లూరు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మారకద్రవ్యాల నిర్మూలనపై ఎస్సై కొమురయ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ నిర్మల, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కౌటాల : డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో యువకులు భాగస్వాములు కావాలని సీఐ సాధిక్ పాష అన్నారు. ప్రపంచ మత్తు పదార్థాల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కోయవాగులోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఇందులో కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సోనియా, విద్యార్థులు పాల్గొన్నారు

రెబ్బెన : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు. అనంతరం సీఐ చిట్టిబాబు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీసు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టి)



రెబ్బెన



కాగజ్‌నగర్ రూరల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
గురువారం | జూన్ 27, 2024 | www.navatelangana.com

భారీ వాహనాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

నవతెలంగాణ-జన్నారం



జన్నారంలోని కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలోని గ్రామాల్లో అటవీ అధికారులు భారీ వాహనాలకు పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని సామాజిక ఉద్యమకారుడు భూమాచారి బుధవారం జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామంలో విస్తత ప్రచారం నిర్వహించారు. అలాగే అన్ని గ్రామాల్లో ఈ ప్రచారం నిర్వహించి ప్రజలను ఐకమత్యం చేసి భారీ వాహనాల ఆంక్షలు ఎత్తివేసే విధంగా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి తిరుపతి, బత్తుల ప్రకాష్, మూగల వెంకటేష్ నేత, కొండపల్లి మహేష్. బాణావత్ రాజు నాయక్, గంగాధర్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ-మందమర్రి



దొరికిన బ్యాగ్‌ను బాధిత మహిళకు తిరిగి ఇచ్చి ఆటో డ్రైవర్లు నిజాయితీ చాటుకున్నారు. పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద బుధవారం గుర్తు తెలియని ఎవరో పోగొట్టుకున్న ఒక హ్యాండ్ బ్యాగ్ అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లకి కన్పించింది. వెంటనే పోలీస్‌స్టేషన్ బ్లూ కోట్ సిబ్బంది గోపాల్‌కు సమాచారం అందించగా అక్కడకు వెళ్లి దొరికిన పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అడ్రస్సు ద్వారా ఆ పర్సు గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఆశ వర్కర్ సుజాతది అని తెలుసుకొని ఆమెకి అందచేశారు. అడుగడుగునా మోసాలు జరుగుతున్న ఈ రోజుల్లో కూడా మందమర్రి ఆటో డ్రైవర్లు తమ నిజాయితీని చాటుకోవడంతో స్థానికులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు కుమార్, రాజు, సంజీవ్, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-జైపూర్

బంగారు భవిష్యత్తు కలిగివున్న యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి జైపూర్ సబ్ డివిజన్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జైపూర్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శ్రీధర్, భీమారం మండల కేంద్రంలో స్థానిక ఎస్సై రాములు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యతని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడి యువకులు జీవితాలను నాశనం చేసుకోవద్దని, స్నేహితులు, తెల్సిన వారు ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటుపడితే వెంటనే దూరంగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం ద్వార రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, ఆత్మహత్య ఆలోచనలు కలుగడం, వ్యక్తులు తమను తాము గాయపర్చుకోవడం, ఇతరులపై దాడులు, హత్యలు దొంగతనాల వంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రధానంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడటం కోసం కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలు, ఇతర ప్రాంతాలలో డ్రగ్స్ సేవిస్తున్నా.. విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, గంజాయి, అక్రమ రవాణా, సరఫరా, విక్రయాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. జైపూర్, భీమారం మండల కేంద్రాల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న యువకులు మాదక ద్రవ్యాల నిర్మూలించడంలో నాకు నేనుగా భాగస్వామినవుతా అని ప్రతిజ్ఞ చేశారు.



జైపూర్‌లో

జన్నారం : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు. యాంటీ డ్రగ్ డేను పురస్కరించుకొని బుధవారం జన్నారంలో పోలీసులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి తహసీల్దార్ చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. యువత చదువుపై దృష్టి సారించాలని ఎస్ఐ సూచించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నరు. స్థానిక పోలీసులు ఫ్లేట్స్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూర్ : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ని మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు అమ్మకాలు జరిగిన, సేవించిన వారు ఎదురుపడిన సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల రవాణా అమ్మకాలు నేరమని, నేరస్తులు పట్టుపడితే టాడ కేసులు నమోదు చేస్తామన్నారు. మాదకద్రవ్యాల అలవాట్ల వల్ల కలిగే దుష్పరిణామాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. తాండూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను గురించి స్లొగన్స్ రూపంలో నినాదాలు చేస్తూ రహదారుల వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

మందమర్రి : మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలన కై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సింగరేణి హై స్కూల్ నుండి మార్కెట్ వీధుల్లో గుండా తిరిగి సింగరేణి స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన ఏసీపీ రవి కుమార్, సింగరేణి ఏరియా జీఎం మనోహర్, సీఐ శశిధర్ రెడ్డి, లయన్స్ క్లబ్ చైర్మన్ సొతుకు సుదర్శన్ హాజరయ్యారు. ప్రజలు, కార్మికులు, డ్రైవర్లు వ్యాపారస్థులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి ప్రధాన వీధుల వెంబడి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియచేస్తానని, మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, ఎస్అండ్ పీసీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, లైన్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.


జైపూర్‌లో



జన్నారంలో



తాండూర్‌లో

జాతీయ అవార్డు అందుకున్న లక్ష్మణ్‌దాస్



నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త, స్వేరోస్ రాష్ట్ర నాయకులు, సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మన్‌దాస్ మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ బన్న లక్ష్మన్‌దాస్ పని చేసిన ప్రతి పని లో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని, ఏ సంస్థలో చేసిన ప్రజలకు దగ్గరగా ఉండి కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుంచి తీసుకోవడం అభినందనీయమన్నారు. 2002లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి, వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని వారు అన్నారు. స్వేరోస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కవి, గాయకులు, రచయిత దరువు ఎల్లన్న, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓయూ జేఏసీ కన్వీనర్ దుర్గం భాస్కర్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, మాజీ ఎంపీటీసీ బన్న స్వరూప, లక్ష్మణ్స్ కుటుంబ సభ్యులు, యోగ శిక్షకులు, బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యదర్శి బాదే వెంకటేష్ పాల్గొన్నారు.

బాల్య మిత్రుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-మందమర్రి

రోడ్డు ప్రమాదానికి గురైన బాల్య మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు బుధవారం ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటారు. మందమర్రి పట్టణానికి చెందిన బుబత్తుల రమేశ్ కుటుంబం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. విషయం తెలుసుకున్న రమేష్‌తో కలిసి ఏడో తరగతి వరకు మేదరి బస్తీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదివిన బాల్య స్నేహితులు ఆపన్నహస్తాన్ని అందించారు. మిత్రుల సహకారం తో సేకరించిన విరాళం రూ.17వేల రమేశ్ కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఏ లక్ష్మినారాయణ, గట్టు శ్రీనివాస్, సామల సత్యనారాయణ, కె శంకర్, ఎస్ అశోక్, కె సంపత్, పి తిరుపతిరెడ్డి, ఎస్ గంగన్న, బొడ్డుపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీఎండీని కలిసిన ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో పనిచేస్తున్న కన్వేయన్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని బుధవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా కన్వేయన్స్ డ్రైవర్ల వేతనాలు కాంట్రాక్టర్లు చెల్లించడం లేదని, వారికి సీఎం పీఎఫ్ డబ్బులను కూడా చెల్లించ కుండా కాంట్రాక్టర్లే దండుకుంటున్నారని, కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎం పిఎఫ్ అమలు చేసిన యాజమాన్యం కాంట్రాక్టర్లచే చెల్లించే విధంగా చూడాలని అన్నారు. అలాగే కనీస వేతనాలు అమలు చేయాలని, భూ నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం టెండర్లు ఇస్తే కొందరు దళారులు ఆ టెండర్లను సబ్ టెండర్లకు ఇచ్చి డ్రైవర్లను కనీస వేతనాలు చెల్లించకుండా మోసగిస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ టెండర్లను భూ నిర్వాసితులకు, నిరుద్యోగులైన సింగరేణి కార్మికుల పిల్లలకు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ పాల్గొన్నారు.

నూతన ఎస్డీఎల్ యంత్రాలను ప్రారంభించిన మేనేజర్



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3,3ఏ గనికి వచ్చిన నూతన ఎస్‌డీఎల్ యంత్రాలను గని మేనేజర్ సంతోష్ కుమార్ బుధవారం పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. అనంతరం భూగర్భ గని లోనికి పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా గనికి ఆరు ఎస్డిఎల్ యంత్రాలు వచ్చాయని వాటి విలువ సుమారు రూ. కోట 55 లక్షలవిలువ ఉంటుందని అన్నారు. నూతన యంత్రాల రాకతో కార్మికులు స్ఫూర్తిదాయకంతో పని చేస్తారన్నారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యంలోని ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎస్డిఎల్ యంత్రాలతో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని గని చేరుకోవాలని ఆయన ప్రతి ఉద్యోగిని, ప్రతి అధికారిని, ప్రతి యూనియన్‌కు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి లక్ష్యసాధనలో కలిసికట్టుగా రక్షణతో తమ విధులను నిర్వహించి వరుసగా లక్ష్యాలను సాధించాలని, ఇదే ఒరవడిని భవిష్యత్తు లో కొనసాగించి గనిని ముందు వరుసలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి శ్రీధర్, పిట్ సెక్రెటరీ మురళీ చౌదరి, సంక్షేమ అధికారి గౌస్ పాషా, పిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, సాయి శ్రావణ్ పాల్గొన్నారు.

పంట వివరాలను పక్కాగా నమోదు చేయాలి

నవతెలంగాణ-తాండూర్

వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి సూచించారు. ఆమె బుధవారం తాండూరు క్లస్టర్ పరిధిలోని మాదారంలో పంట వివరాల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట వివరాల నమోదులో రైతులు వ్యవసాయ అధికారులకు అందుబాటులో ఉండి వివరాల అందించాలని తెలిపారు. పంట సాగు చేసిన రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కానట్లయితే పంట అమ్మకం, రైతుబంధు, పంటల బీమావంటి అనేక పథకాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. ఏఈఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే పంట వివరాలను నమోదు చేయాలని సూచించారు. బీడు భూములను గుర్తించి ప్రత్యేకంగా నమోదు చేయాలన్నారు. ఆమెతో తాండూర్ ఏఈఓ పుష్ప ఉన్నారు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైస్కూల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ అనుసంధానంగా ప్రభావిత గ్రామాల వారి సౌకర్యార్థం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో పాటు హై స్కూల్ ఏర్పాటు చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో కోరారు. ఎస్టీపీపీ ఏర్పాటు నిమిత్తం పెగడపల్లి గంగిపల్లి జైపూర్ ఎలుకంటి శివారు సుమారు 2,400 ఎకరాల భూమి సేకరించిన యాజమాన్యం ప్రభావిత గ్రామాల వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్లాంట్ ద్వారా వెలువడుతున్న దుమ్ముధులి పరిసర గ్రామాల వారికి అనారోగ్యాలు తెచ్చిపెడుతోందని, తమ అవసరాలు తీర్చుకోవడం తప్ప స్థానికుల సమస్యల పట్ల యాజమాన్యం చిత్తశు ద్ధి చూపడం లేదని అన్నారు. గతంలో ఉన్నటువంటి సీఎండి ప్రభావిత గ్రామాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందున ఇప్పుడు సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ తగువిధంగా స్పందించాలని కోరారు. ఆసుపత్రి నిర్మించి అనుభవజ్ఞులైన వైద్యులను నియమించి ప్రభావిత గ్రామాల వారికి వైద్య సేవలు అందించాలని, ఈ గ్రామాల వారి పిల్లల చదువులకై సింగరేణి పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

డిప్యూటేషన్ బదిలీలను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



ఓపెన్ కాస్ట్‌లలో పనిచేసే ఈ పేపర్ ఆపరేటర్లను ప్రతి డివిజన్ నుంచి ఐదుగురు చొప్పున ఆరు నెలలు మణుగూరు ఏరియాకు డిప్యూటేషన్ పై బదిలీ చేసే సర్క్యులర్ను యాజమాన్యం ఉపసంహరించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా అన్నారు. బుధవారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం కొన్ని రోజుల క్రితం మణుగూరులో ఉన్న ఈపీ ఆపరేటర్లను ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేసి ఇప్పుడు ఈపీ ఆపరేటర్ల కొరత ఉందని వివిధ ఏరియా నుంచి 5 చొప్పున డిప్యూటేషన్‌పై ఆరు నెలలు రావాలని సర్క్యులర్ ఏకపక్షంగా జారీ చేయడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. అన్ని ఏరియా నుంచి ఈపీ ఆపరేటర్లను బదిలీ చేయడం వల్ల కార్మికుల అసంతృప్తిగా ఉన్నారని, కార్మికుల పిల్లలకు స్కూల్స్ కాలేజీలలో వారి పిల్లలు అడ్మిషన్స్ తీసుకున్నారని, వీరిని బదిలీ చేయడం వల్ల వారి పిల్లల చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. గతంలో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించుటకు ఈపి ఆపరేటర్లు ఓబి కాంట్రాక్టు చేయకపోతే లక్ష్యాన్ని చేరుకోవాలని ఈపీ ఆపరేటర్లు ఉత్పత్తి కోసం చేసిన కృషిని యాజమాన్యం మరువద్దన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఏ ఓసీలలో కూడా ఎక్కువ మ్యాన్ పవర్ లేదని అన్ని ఓసిలలో యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి కావలసిన మ్యాన్ పవర్ కంటే తక్కువగానే ఉన్నారని, కాబట్టి ఏరియా నుంచి డిప్యూటేషన్‌పై తీసుకువెళ్లాలని యాజమాన్య నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఫిట్ కార్యదర్శి మోతే లచ్చన్న, నాయకులు బద్రి బుచ్చయ్య, గండి సతీష్, ఇతినేని శంకర్, రమేష్ పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులను సీనియర్ సిటీజన్‌లుగా గుర్తించాలి

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల డిమాండ్



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి సింగరేణి విశ్రాంత ఉద్యోగులను సీనియర్ సిటీజన్లుగా గుర్తించి ప్రభుత్వ పరంగా ప్రాధాన్యత కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎం ప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అభిప్రాయపడ్డారు. బుధవారం హైదరాబాద్‌లో సమావేశమైన నాయకులు విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యానికి, కార్మిక సంఘాల నాయకులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. అతి తక్కువగా చెల్లిస్తున్న కోల్‌మైన్స్ పెన్షన్‌తో బ్రతకడం కష్టంగా మారిన తీరును రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి త్వరలో పోస్టు కార్డుల ఉద్యమం ద్వార తెలియజేస్తామని అన్నారు. అదేవిధంగా సింగరేణి అధికారులు, కోల్‌మైన్స్ పెన్షన్ ఫండ్ అధికారులు, విశ్రాంత ఉద్యోగులకు రివైజ్డ్ పెన్షన్ పేమేంట్ ఆర్డర్లు వ్యక్తిగత చిరునామాలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-జన్నారం

విద్యారంగంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు మనీష్ పందిరి అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని పలు విద్యా సంస్థలను మూసివేయించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన పాఠశాలల్లో సమస్యలు పరిష్కారం కాలేదని, విద్యార్థులకు ఇంకా కొత్త పాఠ్యపుస్తకాలు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

నవతెలంగాణ-జన్నారం



హరితహారం కార్యక్రమానికి మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీఓ శశికళ సూచించారు. బుధవారం మండలంలోని చింతగూడ, మల్యాల గ్రామాల్లోని నర్సరీలను ఆమె సందర్శించారు. నర్సరీల్లో పెంచే మొక్కల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

ఆరోపణల్లో నిజం లేదు

నవతెలంగాణ-తాండూర్

మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాహెరాబాను చేసిన ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తాండూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను భూకబ్జాలకు పాల్పడినట్లుగాని, తాను రౌడీ షీటర్ అని గాని నిరూపిస్తే దేనికైనా సిద్ధమన్నారు. రెండేళ్ల క్రితం తన సమీప బంధువు వద్ద భూమి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు వినోద్ వివేక్ లకుసంబంధిత భూమి వ్యవహారంలో ఎలాంటి సంబంధం లేదన్నారు. నిజమైన పట్టాదారులు ఎవరో రెవెన్యూ అధికారులే తేల్చుతారని తెలిపారు.

విద్యుత్ మోటార్లు పునరుద్ధరించిన మాజీ ఉప సర్పంచ్

నవతెలంగాణ-జైపూర్



జైపూర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో నీటి సరఫరాకు సంబంధించిన రెండు విద్యుత్ మోటర్లను స్థానిక తాజా మాజీ సర్పంచ్ సంపత్‌రెడ్డి స్వంత ఖర్చులతో పునరుద్ధరించారు. ఈ సంధర్భంగా బుధవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎస్సీ కాలనీలో తాగు నీటి సరఫరాను ప్రారంభించారు. తాగు నీటి పథకం విద్యుత్ మోటర్లు రెండు చెడిపోయి నీటి సరఫరా నిల్చిపోయినట్లు తెల్సుకున్న అంబాల సంపత్‌రెడ్డి చెడిపోయిన మోటర్ల స్థానంలో మరో రెండు మోటర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మన్, నాయకులు కటుకూరి సత్యనారాయణ, చీనూరి మధు, అంబల్ల రవి, అరిగెల శ్రీనివాస్ గౌడ్, ఇరిగిరాల శ్రావన్, గ్రామ పంచాయతి కార్యదర్శి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జైపూర్



ఉమ్మడి జైపూర్ మండల పరిధిలో నూతనంగా లారీ అసోసియేషన్ ఏర్పాటయింది. జైపూర్, భీమారం మండలాలకు సంబంధించి బుధవారం బెల్లంపల్లి, చెన్నూర్, మందమర్రి కోల్ బెల్ట్ ఏరియా లారీ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉమ్మడి మండల లారీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ ఫయాజుద్దీన్, అధ్యక్షుడు ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా కాజా మొబినూద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎండీ అమీనుద్దీన్, ఎండీ నదీమ్, జనరల్ సెక్రటరీగా గయాస్, అన్వర్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా షఫీ దీన్, సద్దాం, కల్చరల్ సెక్రటరీగా వెంకటి, సోహెల్, ట్రెజరర్‌గా షేక్ షరీఫ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిధి లారీ యజమానులు, మిల్లర్స్ యజమాను పాల్గొన్నారు.

రేపు క్రీడా పాఠశాలకు ఎంపిక పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో 4వ తరగతి చదువుతూ మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 28వ తేదీన జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఆధార్కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, జనన, కులం ధ్రువీకరణ పత్రాలు, 4 ఫొటోలు, 3వ తరగతి ఉత్తీర్ణత పొందిన ప్రోగ్రెస్ రిపోర్టు, 2 జతల నకలు ప్రతులను తీసుకొని ఎంపికకు హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 28వ తేదీ ఉదయం 9 గం.ల నుంచి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక కార్యక్రమంలో ఎంపికకు సంబంధించి క్రీడాంశాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9963539234, 9849158627, 9440141328, 9666026047, 9490919110 లలో సంప్రదించవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా అధికారుల సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల జిల్లా అధికారుల హౌజ్ బిల్డింగ్ మ్యుచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్-మంచిర్యాల జిల్లా సభ్యుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు చాతరాజుల దుర్గాప్రసాద్ (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ) తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎస్ కిషన్ (జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి), కోశాధికారిగా ఏ పురుషోత్తం (జిల్లా వయోజన విద్య శాఖ ప్రాజెక్టు అధికారి), ఉపాధ్యక్షులుగా వి.గణపతి నాయక్ (జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి), ఆర్.శైలజ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి), అసిసోయట్ ప్రెసిడెంట్‌గా డి. వెంకటేశ్వర్రావు (జిల్లా పంచాయతీ అధికారి), కె. చిన్నయ్య (జిల్లా సంక్షేమాధికారి), సంయుక్త కార్యదర్శులుగా యస్.యాదయ్య (జిల్లా విద్యాధికారి), యస్.రాజేశ్వరి (జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి), ఎం గంగారం (జిల్లా గిరిజనాభివద్ధి అధికారి), కె. తిరుపతి (లీడ్ డిస్ట్రిక్ మేనేజర్), ఆర్గనైజర్ కార్యదర్శిగా పి.రవీందర్‌రెడ్డి (షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు), ఎం స్వామిరెడ్డి (పంచాయతీరాజ్ ఈఈ), ఎం.శ్రీనివాస్ (ల్యాండ్ సర్వే), ముఖ్య సలహాదారులుగా సబావత్ మోతిలాల్ (జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నర్సింహాచారి (రోడ్లు-భవనాల శాఖ), న్యాయ సలహాదారులుగా ఎం హరనాథ్ (జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్), కె రాజ్వీరు (జిల్లా యువజన క్రీడా అధికారి), కార్యవర్గ సభ్యులుగా జి.గోపాల్ (జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్), వి ఉదయ(డీఎంహెచ్ఓ), వై.గజానంద్ (జిల్లా మార్కెటింగ్ అధికారి)లు ఎన్నికైనట్లు తెలిపారు.

నవోదయ ప్రిన్సిపాల్‌కు ఉద్యోగోన్నతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్‌లోని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ బి.చక్రపాణి పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆయనకు మహారాష్ట్రలోని పూణే రీజనల్ డైరెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ పదవీ నియామకానికి నవోదయ విద్యాలయ సమితి శాఖాపర పరీక్ష మార్చిలో నిర్వహించగా మౌఖిక పరీక్ష మే నెలలో నిర్వహించారు. ఇందులో దేశవ్యాప్తంగా పది మందికి పదోన్నతి లభించగా దక్షిణ భారతదేశంలోని నవోదయ విద్యాలయాల నుండి కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ బి.చక్రపాణి ఒక్కరే కావడం ఇక్కడ గమనార్హం. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ కాగజ్‌నగర్‌లో 13 ఏండ్లుగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించానని, ప్రతీ ఒక్కరు తనకు సహకరించారన్నారు. ఈ నెల 28న పూణేలో రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నేడు తైబజార్ వేలం పాట

నవతెలంగాణ-కెరమెరి

తైబజార్‌కు శుక్రవారం వేలం పాట నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమన్న ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు షెడ్యూల్ తెగల వారై ఉండాలని, గ్రామ పంచాయతీలో ఎలాంటి పన్నులు బకాయి లేకుండా ఉండాలన్నారు. ఉదయం11 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట ఉంటుందన్నారు.

జూలై 2న వినియోగించిన వాహన సామాగ్రి వేలం

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలోని గుడిపేట తెలంగాణ ప్రత్యేక పోలీసు 13వ బెటాలియంలో వినియోగించిన వాహనాల సామాగ్రికి జూలై 2వ తేదీన ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు కమాండెంట్ జమీన్ భాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పటాలములో వినియోగించిన వాహనాల పాత టైర్లు, ట్యూబులు (73), పాత బ్యాటరీలు (67), వినియోగించిన ఇంజన్ ఆయిల్ (200 లీటర్లు), పాత స్పేర్ పార్ట్స్ వేలం నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు సకాలంలో వేలంకు హాజరు కావాలని తెలిపారు. వేలంను నిలిపివేసే పూర్తి అధికారం కమాండెంట్‌కు ఉంటుందని, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అక్రమ కేసులు నిలిపివేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

సిర్పూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, అతని బంధువులు అమాయకులపై కేసులు మోపుతున్నారని, ఈ అక్రమ కేసులను నిలిపివేయాలని కోరుతూ బుధవారం కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్‌కు కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం డీఎస్పీ కార్యాలయం ముందు రావి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఎమ్మెల్యే అనుచరులు అక్రమ కేసులు బనాయిస్తూ, ట్రాక్టర్ యాజమానులు, విత్తనాలు, ఎరువులు అమ్ముకునే వ్యాపారుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దాల దేవయ్య, ఎంపీపీ దుబ్బుల నానయ్య, నాయకులు దుబ్బుల వెంకన్న పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కేంద్ర ప్రభుత్వం నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమం చేపట్టింది. ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతారెడ్డి, ఆసిఫాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్, నైతం ప్రభాకర్ బయలుదేరారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ

నవతెలంగాణ-సారంగాపూర్



చివరి సర్వసమావేశానికి జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ హాజరై గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. బుధవారం మండల సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు ఆడే సవితబాయి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎంపిటిసిలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. చించోలి(బి) ఎంపీటీసీ వెంకటరమణారెడ్డి గ్రామాలలో కరెంట్ తరచూ పోతోందన్నారు. దీనికి విద్యుత్ అధికారి సాయికిరణ్ పరిష్కారానికి చర్య తీసుకుంటామని తెలిపాడు. ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవాలని, అర్హులైన వారికి సబ్సిడీ అందేలా చూడాలని కోరారు. అనంతరం ఎంపీపీ ఆడే సవితబాయి, జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పథని రాధ, పలువురు ఎంపీటీసీలకు, కో ఆప్షన్ సభ్యునికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీకాంతారావు, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏంఈఓ మధుసూదన్, ఈఓ రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, పిఆర్ ఏఈ శరత్ కుమార్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

అదనపు కలెక్టర్‌గా పనిచేసి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-భద్రాచలం ప్రాజెక్టు అధికారిగా పదోన్నతిపై వెళ్లిన బి రాహుల్ జిల్లాకు విశిష్ట సేవలు అందించారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్‌సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్‌తో కలిసి హాజరై బి.రాహుల్ దంపతులను శాలువాలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్‌గా బి.రాహుల్ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జిల్లాలో అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టారని, జిల్లాలో ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో జిల్లా అధికార యంత్రాంగంతో మమేకమై పని చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌గా గ్రంథాలయ అభివృద్ధి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, జిల్లాలో ప్రజలకు తాగునీరు అందించడంలో నోడల్ అధికారిగా, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అహర్నిశలు విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా బి.రాహుల్ మాట్లాడుతూ మంచిర్యాల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించినందుకు సంతోషంగా ఉందని, విధి నిర్వహణలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

నానో ఎరువులతో మంచి దిగుబడులు సాధ్యం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నానో ఎరువులతో మంచి దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ సహకార సంఘం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో ఇండియన్ ఫార్మర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ నానో యూరియా, నానో డీఏపీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సింగిల్విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నానో యూరియాను వాడి రైతులు మంచి దిగుబడులు సాధించాలన్నారు. ఇఫ్కో నానో యూరియా, నానో యూరియాలు వాడడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు వస్తాయని, రాబోయే కాలంలో అన్నీ రకాల ఎరువులు కూడా ద్రవ రూపంలోనే వచ్చే అవకాశం ఉందన్నారు. వీటిని చల్లడం వలన మొక్కల ఆకుల ద్వారా పీల్చుకొని ఎరువు వధా కాకుండా ఉంటుందని, భూమిని కాలుష్యం కాకుండా కాపాడగలమని తెలిపారు. రైతుల అనవసర ఖర్చులు తగ్గి, లాభసాటిగా వ్యవసాయం చేయవచ్చున్నారు. కార్యక్రమంలో ఇఫ్కో డీఎం బాల వికాస్‌రెడ్డి, మార్క్ ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి, ఏఈఓలు, సహకార సంఘం సీఈఓ రమణ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

హరితహారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

హరితహారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు డీఆర్‌డీఓ కుటుంబరావ్ పేర్కొన్నారు. బుధవారం ఎంపిడిఓ సమావేశ మందిరంలో గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున జూలై మాసంలో హరితహారం కింద చెట్లను నాటే బృహత్తర కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. హరితహారంలో ప్రతి పంచాయతీకి నిర్దేశించిన పది వేల మొక్కలు నాటడానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో, చెరువు గట్లపైన, ఖాళీ స్థలాల్లో విరివిగా చెట్లు నాటాలని సూచించారు. ప్రతి ఇంటింటా కనీసం ఐదు పండ్ల జాతి మొక్కలను పంపిణీ చేయాలన్నారు. నాటిన మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఇది వరకే వివిధ పంచాయతీల్లో నిర్వహిస్తున్న మొక్కలకు నిరంతరంగా నీళ్లు అందించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీలకు మొక్కలు నాటే పనులు కల్పించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ భాస్కర్, ఎంపీపీ జీవన్‌రెడ్డి, ఈసీ శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

గ్రామీణ ప్రాంతాలలో పశువులకు వైద్య సేవలందించే తమకు సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు సకాలంలో వేతనాలు చెల్లించాలని సంచార పశు వైద్య సిబ్బంది కోరుతున్నారు. పాడి పశువులకు అనారోగ్యం సమస్య వచ్చిన సమయంలో 1962 కాల్ చేయగానే తాము సంచార పశు వైద్య వాహనంలో వెళ్లి సేవలందిస్తున్నామని తెలిపారు. ఒక వాహనంలో వెటర్నరీ డాక్టర్, డ్రైవర్‌తో పాటు అటెండర్, ప్యారావెట్ ఉంటారనీ, తమకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోతున్నారు.

బెస్ట్ అవైలబుల్‌లో చేరండి

నవతెలంగాణ-ఉట్నూర్

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో వారం లోపు చేరాలని డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో విద్యార్థులకు సీట్లు పొందిన పత్రాన్ని అందజేశారు. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన విద్యార్థులు తమకు కేటాయించిన పాఠశాలలో వారం లోపల చేరాలని డీడీ పేర్కొన్నారు. 3వ తరగతిలో 50 మంది, 5వ తరగతిలో 25మంది, 8వ తరగతిలో 25 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. పూర్తి పారదర్శకంగా విద్యార్థులకు సీట్లు కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలోబీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, యం.గోవింద్‌రావు, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ టి.మహేందర్ కుమార్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు గైర్హాజరు కాకుండా రోజు వచ్చి శ్రద్ధగా పాఠాలు విని మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి బాలాజీ కాంబ్లే, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిని గుర్తించి బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడకుండా యువతకు కుటుంబ సభ్యులు అవగాహన కల్పించాలని తెలిపారు. యువత మత్తు పానీయాలు, సిగరెట్లు, గుట్కాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పౌరులు మాదకద్రవ్యాలకు బానిస కాకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతోందన్నారు.

పట్టణంలో ర్యాలీ

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ ప్రయివేట్ విద్యా సంస్థల విద్యార్థులు, పోలీసులు, పట్టణ ప్రముఖులు, విద్యాశాఖ, ఐసిడిఎస్ తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ర్యాలీలో డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం, యువతను కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల శారీరక, మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలల స్థాయి నుంచి విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించి అవగాహన పోస్టర్లను అధికారులు, యువతతో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, డిడబ్ల్యుఓ నాగమణి, డీఈవో రవీందర్‌రెడ్డి, డిఎంహెచ్ఓ ధనరాజ్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ఐసిడిఎస్, పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు : మాదకద్రవ్యాల నిర్మూలపై బుధవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నేటి సమాజంలో యువత మాదకద్రవ్యాలతో నిండు జీవితాలను పాడు చేసుకుంటోందని పోలీసులు పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, గోపాల్, గంగన్న, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, శ్రీనివాస్, మురళీధర్ పాల్గొన్నారు.

బోథ్ : గంజాయి నిర్మూలించడం అందరి బాధ్యత అని సీఐ రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు సోనాలలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుండి మండల కేంద్రంలోని వీధుల గుండా విద్యార్థులు, యువకులు కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బోథ్, సోనాల బస్టాండ్‌లలో ప్రజలతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్సై రాము, ఎంపిడిఓ రమేష్, ఎంపీఓ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, ఎంపీటీసీ మహేందర్, మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్, సొనాల యువజన సంఘం అధ్యక్షుడు తుల హరీష్, సభ్యులు రంజిత్, వెంకట్, శరత్ పాల్గొన్నారు.

నార్నూర్ : మాదక ద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని ఏఎస్ఐ గంగారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో గాంధీ చౌక్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, మద్యపానం, దుమపానం, డ్రగ్స్, పొగాకు లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రాణాలు కోల్పోవద్దన్నారు. విలువైన ప్రాణాలు కోల్పోకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అవగాహన కార్యక్రమంలో పోలీసులు తానాజీ, గోపి, జైవంత్‌రావ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ : యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ రమేష్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులతో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం దేగమ గ్రామంలో మాదక ద్రవ్యాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ శంకర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై నరేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : సమాజంలో విజృంభిస్తున్న మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్సై దుబ్బాక సునీల్ అన్నారు. బుధవారం పోలీసులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులలో ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంజి చౌక్ వరకు కొనసాగింది. మత్తు పదార్థాలు వద్దురా, దీనిని సేవించ వద్దురా, దీనికి బానిసై ఆరోగ్యం పాడు చేసుకోవద్దురా, ర్యాలీలో అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఇందులో ఉపాధ్యాయులు సత్యనారాయణ, నాందేవ్, మచ్చిందర్, పిడి మమత పాల్గొన్నారు.

లోకేశ్వరం : మత్తు పదార్థాలనుసక్తంగా ఉండి సవ్యసమాజస్థాపన జరగాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని, వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో కళాశాల అధ్యాపక బృందం, ఎస్ఐ మోహన్ రావ్, పోలీసు సిబ్బంది విద్యార్థులున్నారు.

ఉట్నూర్ : మాదక ద్రవ్యాలను బానిసలు కావద్దని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. బుధవారం పట్టణంలోని కేబీ కాంప్లెక్స్ నుండి ఐబీ చౌరస్తా వరకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, పోలీసులు ర్యాలీలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ మొగిలి, ఎస్ఐ మనోహర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని స్వర్ణ గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ రవి, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కెరమెరి : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడితే భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై గుంపుల విజయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాగజ్‌నగర్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆ సమాజం తిరోగమనంలో పయనించినట్లేనని అన్నారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ శంకరయ్య, ఎస్ఐలు అంజన్న, మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.